రాగం: కానడ

తాళం: ఖండచాపు

నగుమొగముతోడి ఓ నరకేసరి
నగరూప గరుడాద్రి నరకేసరి

1. అమిత దానవహరణ ఆది నరకేసరి
నమిత బ్రహ్మాదిసుర నరకేసరి
కమలాగ్ర వామాంక కనక నరకేసరి
నమోనమో పరమేశ నరకేసరి

2. రవిచంద్రశిఖనేత్ర రౌద్ర నరకేసరి
నవనారసింహ నమో నరకేసరి
భవనాశినీతీర భవ్య నరకేసరి
నవరసాలంకార నరకేసరి

౩. శరణాగతత్రాణ సౌమ్య నరకేసరి
నరకమోచననామ నరకేసరి
హరి నమో శ్రీవేంకటాద్రి నరకేసరి
నరసింహ జయ జయతు నరకేసరి